నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం, 11 మే 2025
అనంతపురం
శ్రీ సత్యసాయి
పేజీలు 9



# చెన్నకేశవా.. గోవిందా గోవిందా

కమనీయం చెన్నకేశవుడి రథోత్సవం...

తిలకించి పులకించిన భక్తులు. పోటెత్తిన పట్టు కేంద్రం.

**హాజరైన మంత్రి సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి.**



**ధర్మవరం మేజర్ న్యూస్:**

చెన్నకేశవుడి గోవిందా నామ స్వరంతో పట్టు కేంద్రం పులకించింది. దీంతో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం కమనీయంగా సాగింది. పట్టు కేంద్రంలో శనివారం నిర్వహించిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను పెద్ద ఎత్తున భక్తుల తరలివచ్చారు. 11 రోజులుగా జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఏడు గంటలకు మడుగుతేరు... సాయంత్రం 4 గంటలకు బ్రహ్మ రథోత్సవం, 6 గంటలకు దూళో త్సవాలను భక్తులు నిర్వహించారు. ఈ మడుగుతేరు రథోత్సవం పు మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఆలయ హడక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్, ఈవో వెంకటేశ్వర్లు ఈ ఉత్స వాలకు హాజరై రథాన్నిలా గారు. అంతకు మునుపు స్వామివారిని పట్టణ ప్రముఖులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద నుండి చెన్నకేశవ స్వామి భూదేవి, శ్రీదేవి ఉత్సవ విగ్రహాలను గజవాహనంపై వ్రతం వద్దకు తీసుకువచ్చి అందులో ఉంచారు.

04



వ్యవసాయ ఉత్పత్తులకు

# విలువ పెంచేందుకు గోదాంలు

ప్రారంభోత్సవంలో మంత్రి సత్యకుమార్ యాదవ్.

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కూడిన బహుళ ప్రయోజన గోదామును శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ గోదాము నాబార్డ్ సహకారంతో గొట్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించడం జరిగిందన్నారు. ఇది గ్రామ స్థాయిలో వ్యవసాయ దిగుబడుల నిల్వ, ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ వృద్ధి వంటి అవసరాల కోసం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులకు మరింత లాభదాయకమైన ధరలు లభించేందుకు ఈ గోదాము ఓ ప్రయోజనకరమైన

మిగతా 2లో





# నేడు డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ రాక

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** గోరంట్ల మండలంలోని కల్లి తండాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ అంత్యక్రియలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టపర్తికి విచ్చేయనున్నారు. ఆదివారం ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానం ద్వారా శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి చేరుకోనున్నారు. శ్రీ సత్యసాయి విమానాశ్రయం నుంచి రహదారి మార్గం గుండా కల్లి తండాకు వెళ్లి మురళి నాయక్ మృతదేహానికి నివాళులర్పించిన అనంతరం శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి విచ్చేసి బెంగళూరు వెళ్ళనున్నారు. ఆదివారం ఉదయం ప్రత్యేక విమానం ద్వారా విజయవాడ నుంచి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఉదయం 7:30 గంటలకు శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి రానున్నారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయం నుంచి రహదారి మార్గం ద్వారా నారా లోకేష్ కల్లి తండాకు చేరుకొని అమర్ జవాన్ మురళి నాయక్ అంత్యక్రియలకు పాల్గొననున్నారు. అంత్యక్రియలు ముగిసిన అనంతరం శ్రీ సత్య సాయి విమానాశ్రయానికి విచ్చేసి ఇక్కడి నుంచి గన్నవరం వెళ్లనున్నట్టు జిల్లా కలెక్టర్ కార్యాల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.



వీర జవాన్ మురళి నాయక్‌కు

# నివాళులర్పించేందుకు తరలిన ప్రజలు

**కదిరి ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో 100 వాహనాల్లో తరలిన పార్టీ, శ్రేణులు ప్రజలు**

**కదిరి, మేజర్ న్యూస్ :** పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ స్వగ్రామమైన గోరంట్ల మండలం తల్లి తండాకు పార్థివ దేహం తీసుకురావడం జరిగింది. శనివారం సాయంత్రం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో 100 వాహనాలలో వీర జవాన్ పార్థివ దేహానికి నివాళు లర్పించేందుకు నియోజకవర్గ

మిగతా 4లో

పెన్నహోబిలంలో వేడుకగా

# ధ్వజారోహణ ఉత్సవం

**అష్టదిక్పాలకులకు, బ్రహ్మాది దేవతలకు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్స వాలను పురస్కరించుకొని త్రయోదశి శనివారం ఉదయం ధ్వజారోహణం క్రతువును ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఆలయం లోని ధ్వజ స్తంభానికి విశిష్ట పూజలు ఆచరించారు. అనంతరం పెన్నోహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల వేడుకలు లోకానికి తెలిసేలా ఆహ్వానం పలుకుతూ స్వామివారి గరుడ పతాకం ధ్వజారోహణం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు





మాట్లాడు తూ పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు సక్రమంగా నిర్వర్తించాలని గరుడుని ద్వారా అష్టదిక్పాలకులకు, బ్రహ్మాది దేవతలకు ఆహ్వానం పలకడం ప్రతి యేడాది జరిపే ఆనవాయితీగా తెలిపారు. ప్రపంచ మానవాళికి శుభం

మిగతా 3లో

## వీర జవాన్ మురళి నాయక్‌కు అశ్రు నివాళి

**-ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, ఎంఈఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ నారాయణస్వామి**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఆపరేషన్ సింధూరులో భాగంగా శుక్రవారం సత్యసాయి జిల్లా వీరమరణం పొందిన మురళి నాయక్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, ఎం ఈ ఎఫ్ జాయింట్ సెక్రెటరీ నారాయణస్వామి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వీర జవాన్ కు ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ధనంజయుడు, టిడిపి నాయకుడు భీమ్లింగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శివరాజ్, తెలుగు యువత మండల అధ్యక్షులు ఎస్ గోవిందు పాల్గొన్నారు.

## అమ్మ అన్న పదం అద్భుతం మాతృమూర్తులకు మదర్స్ డే శుభాకాంక్షలు

**ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి**



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలం శివరాంపేట గ్రామంలో గల అంగన్వాడి సెంటర్లో శనివారం మదర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అమ్మ అన్న పదం అద్భుతం. అమ్మకు మన జీవితం మే ఆనందం అని తెలిపారు. అమ్మ యొక్క గొప్పదనం గురించి వివరిస్తూ మాతృమూర్తులందరికీ మదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అంగన్వాడి పిల్లల చేత వారి తల్లులకు గ్రీటింగ్ అందజేసి మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. మాతృమూర్తులు వారికి దీర్ఘాయుష్మాన్ భవ అని దీవించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి, సూపర్వైజర్ అరుణమ్మ, ఎం ఎస్ కే డి ధనలక్ష్మి, ఆర్ ఎం రామ్మోహన్రావు, అంగన్వాడీ టీచర్లు శ్యామల, ఉష నాగలక్ష్మి, శాంతి, చౌడమ్మ,పుష్పావతి, గ్రామంలోని తల్లులు కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగింది.

## అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం ఒకే విడతలో రూ.20 వేలు జమ చేయాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పీఎం కిసాన్ తో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు పంట పెట్టుబడి సహాయం ఒకే విడతలో రైతన్నల ఖాతాల్లో జమ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని ఎపి రైతు సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వి శివారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సంజీవరెడ్డి ఒన్నూరప్ప మాట్లాడుతూ జిల్లాలో గత ఖరీఫ్ రబీ లో అతివృష్టి అనావృష్టి వలన పంటలు నష్టపోయి,పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు అప్పుల్లో కూరుకుపోయి దిక్కుతోచని పరిస్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, పండిన కొద్ది పంటలు కూడా మిరప,పత్తి,చీని,అరటి,పోగాకు, పప్పు శనగ,రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. , గత వైసిపి ప్రభుత్వం చేసిన మోసం ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా అదే పద్ధతుల్లోనే రైతులకు అన్యాయం చేయడం సరైంది కాదన్నారు. హంద్రీనీవా నీవా కాలువ పదివేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచాలని రైతులు,రైతు సంఘాలు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తుంటే తెలుగు దేశం కూటమి ప్రభుత్వం పట్టించుకోకుండా మొదటి ఫేస్ లో 3850 క్యూసెక్కుల కుదించి, రెండో ఫేస్ లో కాంక్రీటు లైనింగ్ పనులు చేయడం వలన హంద్రీనీవా ఆయకట్టు రైతులకు ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది కొంతమంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు లైనింగ్ పనులు వద్దని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లిన ముఖ్యమంత్రి పట్టించుకోకుండా లైనింగ్ వేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి పండ్ల తోటలు రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా కాలువ లైనింగ్ పనులు రద్దుచేసి కాలువ పదివేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచి పిల్ల కాలువలు పూర్తి చేసి చెరువులకు నీరు ఇచ్చి జిల్లా రైతులను ఆదుకోవాలన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో... బిజెపి ప్రతినిధులు

**యుద్ధంలో భరతమాతకు విజయం చేకూరాలని ప్రత్యేక పూజలు**

**అమరుడు వీర జవాన్ మురళి నాయక్ కు సద్గతులను ఇవ్వాలని ఆకాంక్ష**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ ప్రతినిధులు దగ్గుపాటి సౌభాగ్య, దగ్గుపాటి శ్రీరాములు, మాదినేని లక్ష్మీనారాయణ, సిద్ధప్ప, మాలపాటి హరిప్రసాద్ చౌదరి శనివారం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయ సన్నిధికి చేరిన భాజపా ప్రతినిధులను దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మూలమూర్తి చెంత అర్చకులు మయూరం బాలాజీ చార్యుల ఆధ్వర్యంలో అర్చకులు సాయి శ్రీనివాస్ వారి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భాజాపా ప్రతినిధులకు స్వామి ఆశీర్వచనం అందించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా భాజపా మహిళా విభాగం నాయకురాలు దగ్గుపాటి సౌభాగ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ పాకిస్తాన్ యుద్ధంలో మన తల్లి భరతమాతకు విజయం చేకూరాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కోరినట్లు తెలిపారు. మన వీర సైనికులు విజయగర్వంతో ముందుకు సాగాలని, యుద్ధభూమిలో భారత జవాన్లు విజయం సాధించి భరతమాత జాతీయ పతాకాన్ని కాశ్మీర్ సరిహద్దుల్లో ఎగరవేయాలని, యుద్ధంలో భారత్ పాకిస్థాన్ ను మట్టి కరిపించి, ప్రధాని నరేంద్ర మోడీ విజయగర్వంతో తలెత్తుకునేలా స్వామి ఆశీర్వచనం అందించాలని భరతమాత పేరున విశిష్ట అర్చనలు చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ కు భగవంతుడు సద్గతులు ఇవ్వాలని, బాధిత తల్లిదండ్రులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటూ వీర జవాన్ కు నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జెట్టి గోపాల్, రమేష్, బాలు, బెస్త రామాంజనేయులు, నింబగల్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మహిళకు బి నెగిటివ్ రక్తం అందించిన..

**రక్తదాత నర్రావుల కృష్ణమూర్తి**

**50వ సారి రక్తదానం చేసిన గొప్ప మానవతావాది**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రక్త హీనత లోపంతో బాధపడుతున్న ఓ బాధితబ్ గర్భిణీ మహిళకు శనివారం అరుదైన బి నెగిటివ్ రక్తాన్ని అందించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు రక్తదాత ఉరవకొండ పట్టణానికి చెందిన నర్రావుల కృష్ణమూర్తి. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన గర్భిణీ మహిళ ఆరోగ్య పరీక్షల కోసం ఉరవకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లారు. వైద్యులు పరీక్షించి అత్యంత అరుదైన బి నెగిటివ్ రక్తం ఎక్కించాలని బాధిత కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో వారు జిల్లాలోని రక్త నిధులు, బయట వెతకగా ఒక యూనిట్ రక్తం మాత్రమే సమకూరింది. మరో యూనిట్ రక్తం కోసం అన్ని విధాల ప్రయత్నించగా ఫలితం దక్కలేదు. స్థానికంగా కొందరు విషయాన్ని ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేల్పుల మురళి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేల్పుల మురళి, సభ్యులు తక్షణమే స్పందించి ఎలాంటి ఆలస్యం లేకుండా హుటాహుటిన అనంతపురం రక్త నిధికి రక్తదాత నర్రావుల కృష్ణమూర్తిని పంపగా ఆయన తన రక్తాన్ని దానం చేశారు. రక్తదాతకు, ఆపద్బాంధవ ట్రస్టుకు బాధిత మహిళ కుటుంబ సభ్యు లు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా నర్రావుల కృష్ణమూర్తి 50వ సారి రక్తదానం చేసినందుకు ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులు ఆయనను అభినందించారు.

## వ్యవసాయ ఉత్పత్తులకు విలువ పెంచేందుకు గోదాంలు

▸▸ మొదటి పేజీ తరువాయి

వేదికగా మారుతుంది అని తెలిపారు. అంతేకాకుండా, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ రంగ అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా రైతుల సాధికారతకు, రైతు సంఘాల స్థాయిని పెంచేందుకు అన్ని మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, సొసైటీ సీవో, అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు, అనంతపురం మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, గొట్లూరు అనిల్, గ్రామ ప్రజలు, రైతులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళీ నాయక్‌కు అశ్రునివాళి



**గుత్తి, మేజర్ న్యూస్ :** దేశ రక్షణలో ప్రాణాల ర్పించిన అమర వీరుడు మురళీ నాయక్ కు గేట్స్ కళాశాలలో నివాళులు అర్పించారు. పట్టణ సమీపంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు కళాశాల డైరెక్టర్ వీ కే శ్రీవాణి, కరస్పాండెంట్ పద్మావతమ్మ, యండీ రఘునాధరెడ్డి శనివారం కళాశాలలో సంతాప సభ నిర్వహించారు. ముందుగా మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడు మరచి పోదని గేట్స్ ఎండి రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అంతేకాకుండా కరస్పాండెంట్ వి కే పద్మావతమ్మ మరియు డైరెక్టర్ వికే శ్రీవాణి మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాటి మరణించిన మురళీ నాయక్ వీర మరణం పొందడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. మురళి నాయక్ చూపిన ధైర్య, సాహసాలు దేశానికే గర్వకారణమని అన్నారు. అలాగే అతని కుటుంబానికి 25వేల రూపాయల సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏవో ఇంతియాజ్ భాషా, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తులచే మొక్కజొన్న కుప్పకు నిప్పు

**దాదాపు 2 లక్షల రూపాయలు పైగా నష్టం**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామానికి చెందిన ప్రతాప్ రెడ్డి అనే రైతుకు చెందిన ఐదు ఎకరాల మొక్కజొన్న పంటను తొలగించి ఆ పంటను కుప్పగా (రాసిగా) వేయడం జరిగిందని శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు మొక్కజొన్న కుప్పకు నిప్పు పెట్టడంతో మొక్కజొన్న కంకులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయని, రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు దాదాపు రెండు లక్షలకుపైగా నష్టం వాటిల్లిందన్నారు. రైతు ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వగా ఫైర్ ఇంజన్ వారు పక్క పొలాలకు మంటలు వ్యాపించకుండా మంటలను ఆర్పి వేయడం జరిగింది. చేతికొచ్చిన పంట పూర్తిగా అగ్నికి ఆహుతి అవడం జరిగిందని కావున అధికారులు స్పందించి పంటకు నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు అధికారులకు విన్నవించుకున్నారు.

## చికిత్స పొందుతున్న జెడ్పిటిసికి ఆర్థిక సహాయం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి బెంగళూరులో చికిత్స పొందుతున్న జెడ్పిటిసి రాధాస్వామికి ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకులు జీకే కృష్ణమూర్తి శనివారం మణిపాల్ హాస్పిటల్ కు చేరుకుని ఆయన్ని పరామర్శించి తన వంతుగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని రాధాస్వామి కుటుంబ సభ్యులకు అందించి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు జడ్పిటిసి, వైసిపి నేత అయ్యగార్ల పల్లి మంజునాథ్, కుందుర్పి మండల వైసిపి నాయకులు జయసింహా తదితరులు పాల్గొన్నారు.

## భారత సైనికుల క్షేమం కోసం ప్రత్యేక పూజలు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలం కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో శనివారం అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షుడు కొనగండ్ల రాజేష్ భరతమాత క్షేమం కోసం ప్రత్యేకమైన పూజలు నిర్వహించాడు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. భారత సైనికులు కేవలం పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాల పైన మాత్రమే దాడులు నిర్వహిస్తుందని పాకిస్తానీ ప్రజలకు ఎలాంటి హాని కలిగించడం లేదని ఇది భారతీయుల మానవత్వం అని తెలిపారు. కానీ పాకిస్తానీ ప్రభుత్వం టెర్రరిస్టులను ప్రోత్సహిస్తూ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని వారు భారతదేశంలోని జనవాస ప్రాంతాలలో దాడులు నిర్వహిస్తుందని , పాకిస్థానీ తీవ్రవాదులు కాశ్మీర్ ప్రాంతంలో కవింపు చర్యలకు పాల్పడుతుందని, ప్రధాని మోడీ ఆదేశాలతో భారత సైనిక దళం ఉగ్రవాద దాడులను సమర్ధవంతంగా తిప్పి కొడుతుందని తెలిపారు, జమ్ము కాశ్మీర్ కాల్పుల్లో అమరుడు అయిన మురళి నాయక్ కుటుంబానికి భారత ప్రభుత్వం భారత ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. పాకిస్తానీ ఉగ్రవాదులపై ఉక్కు పాదం మోపి పాకిస్తాన్



ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మన దేశ సైనికులు విజయం సాధించాలని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామికి వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడేరు మండల బిజెపి అధ్యక్షులు ఇప్పేరు నాగరాజు, కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు మలోబులు, బిజెపి దళిత మోర్చా జిల్లా నాయకుల కు కుంటున్న, జిల్లా నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెన్నహొబిలంలో వేడుకగా ధ్వజారోహణ ఉత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

కలగాలని గరుడ పతాకాన్ని ధ్వజస్తంభం పై ఆరోహణం గావించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండు రావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమం తొలి తరం దండోరా నాయకుడు మీనుగ భాను ప్రకాష్

### ఘన నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ ప్రతినిధులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితికి ఉరవకొండ ప్రాంతంలో ఊపిరి పోసి, మాదిగల్లో చైతన్యం నింపిన ఉద్యమ తొలితరం దండోరా నాయకుడు జల్లిపల్లి మీనుగ భాను ప్రకాష్ అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ ఉద్యోగుల సంఘం, ప్రజా సంఘాల ప్రతినిధులు తెలిపారు. దండోరా నాయకుడు మీనుగ భాను ప్రకాష్ శనివారం ఉదయం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందడంతో జల్లిపల్లి లోని మృతుని స్వగృహాన్ని సందర్శించిన ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం మీనుగ భాను ప్రకాష్ అంతక్రియలో పాల్గొని ఆయనకు తుది కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా దండోరా ఉద్యమానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఉరవకొండ తాలూకాలో దళిత బహుజన వర్గాల కోసం తుది శ్వాస విడిచే వరకు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాడినట్లు గుర్తు చేశారు. ఏ బి సి డి వర్గీకరణ సాధన కోసం పోరాటం చేసిన గొప్ప దళిత నాయకుడు భాను ప్రకాష్ అని ప్రతినిధులు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఎం ఎస్ పి జాతీయ అధ్యక్షుడు వైకె విశ్వనాథ్, ఎం ఈ ఎఫ్ జాతీయ అదనాపురం కార్యదర్శి బండారు శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరి గోపాల్, ఉరవకొండ తాలూకా మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సింగాడి దుర్గాప్రసాద్, మీనుగ భాస్కర్, సాకే భాస్కర్, వంశీకృష్ణ, ఎన్నప్ప, ఎమ్మార్పీఎస్ ఉరవకొండ మండల అధ్యక్షులు ఎల్లన్న, ఎస్సీ ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్, దళిత గిరిజన హక్కుల సాధన సమితి అధ్యక్షులు గోపాల్, ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రశేఖర్, ఆర్టీసీ ఎంప్లాయిస్ నాయకులు ఆనంద్ రాజ్, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక మధు ప్రసాద్, రాము, జల్లిపల్లి సురేంద్ర, పొదుగు రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, జల్లిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్ధం



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని లక్ష్యంపల్లికి చెందిన చిన్న సుబ్బయ్య గడ్డివాముకు గుర్తు తెలియని వ్యక్తులు శనివారం నిప్పు పెట్టడంతో దగ్ధమైంది గ్రామ సమీపంలో చిన్న సుబ్బయ్యకు చెందిన స్థలంలో ఈ ఏడాది నూతనంగా వ్యయ ప్రయాసలకు గురైన గడ్డివామిని వేసుకున్నారు అతన్ని ఆర్థికంగా నష్టపరచాలని ఉద్దేశంతో గడ్డివాముకి నిప్పు పెట్టారు దీంతో మంటలు వ్యాపించి పూర్తిస్థాయిలో వామి దగ్ధమైంది గ్రామస్తులు మంటలకు ఆర్పేయాతనం చేసిన మండల అదుపులోకి రాలేదు ఈ విషయాన్ని పోలీసులు అగ్నిమాపక సిబ్బంది అందించిన ప్రయోజనం లేకపోయింది గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు దీంతో సుమారు 1.5 లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితుడు చిన్న సుబ్బయ్య తెలిపారు.

## జవాన్ మురళి నాయక్ వీరమరణంపై ఎన్ఎస్‌యుఐ శాంతి ర్యాలీ

**మద్దతు తెలిపిన డీసీసీ అధ్యక్షుడు వై.మధుసూదన్ రెడ్డి**

**నినాదాలతో దద్దరిల్లిన అనంతపురం**

**పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపివేయాలని డిమాండ్**

**ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో జరిగిన శాంతియుత నిరసన ర్యాలీకి**

**పెద్ద ఎత్తున తరలివచ్చిన విద్యార్థులు..**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పాకిస్తాన్లో జరిగిన యుద్ధంలో శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తాండా కు చెందిన ఆర్మీ జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందడం పై ఎన్.ఎస్.యు.ఐ. ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున విద్యార్థులతో కలసి శాంతి ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి, అనంతపురం అర్బన్ ఇంచార్జ్ దాదా గాంధీ గారు, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ కిషోర్, ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా అధ్యక్షులు ఓబులేసు, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు రాము యాదవ్, వంశీ యాదవ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్మీ జవాన్ మురళి నాయక్ కోసం కొద్దిసేపు మౌనం వహించి సంతాపం తెలుపుతూ ఘన నివాళులు అర్పించారు. మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు వై.మధు సుధన్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ సేవలు మరువలేనివని, దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ అని కొనియాడారు. సరిహద్దుల్లో మురళి నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశానికి కాక రాష్ట్ర ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమని మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని తెలుపుతూ ఘనంగా నివాళులర్పించారు.

## నేడు శ్రీ నరసింహ స్వామి జయంతి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని మల్లాపురం గ్రామ పరిధిలో వెలిసిన శ్రీ విప్రమలై లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నేడు నరసింహస్వామి జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి లక్ష తులసి అర్చన , మహా నారాయణ, ప్రధాన నరసింహ హొమాలు, పూర్ణాహుతి, మహా మంగళహారతి జరుగుతాయని ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు శ్రీరామ్మూర్తి స్వామీజీ తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు నరసింహస్వామి జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు .12వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కావున భక్తులు పాల్గొని స్వామి వారి కృపను పొందాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు విమానయోగం



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** పదిలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు సొంత ఖర్చులతో విజయవాడకు విమానం తీసుకెళ్లి వారిలో ఆనందం చూడాలని ఉద్దేశంతో పెద్దవడుగూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ దంపతులు రమేష్ బాబు, హేమలత చొరవ తీసుకొని ప్రయాణం వెళ్లారు శనివారం కడప విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుంచి విజయవాడకు 9 మంది విద్యార్థులతో కలిసి వెళ్లడంతో మండల విద్యాధికారులు పలువురు ఉపాధ్యాయ సంఘాలు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు చంద్రిక యువలక్ష్మి అనూష అల్తాఫ్ హరీష్ శృతి అవినాష్ మరో విద్యార్థులను విజయవాడకు తీసుకెళ్లి అక్కడ ముఖ్యమైన ప్రదేశాలు చూపించి తిరిగి వారి సొంత గ్రామాలకు తీసుకురానానట్లు ఉపాధ్యాయ దంపతులు తెలిపారు.

## నాలుగు పెద్ద పులుల సంచారం



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని కరిడికొండ గ్రామ సమీపంలోని కొండ గుట్టల్లో నాలుగు పెద్ద పులుల సంచారం కలకలం రేపింది. శనివారం తెల్లవారుజామున పెద్దపులులు సంచరించడం చూసిన లారీ డ్రైవర్లు పరుగులు తీశారు. ఒక డ్రైవర్ తన సెల్ ఫోన్ లో చిత్రికరిం చారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు భయందోళనకు గురైయ్యారు. గతంలో ఇదే విధంగా పులులు సంచరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అటవీ శాఖ ఆధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## నరసింహ స్వామి జయంతి ఏర్పాట్లు పూర్తి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి కోట లక్ష్మినరసింహస్వామి దేవాలయం నందు నరసింహ జయంతి పురస్కరించుకొని శనివారం సాయంత్రం నుండి లలితా సహస్రనామ కుంకుమార్చన మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం, కార్యక్రమాలు జరిగాయి. నేడు ఉదయం 8 గంటలకు శ్రీవారికి విశేష అభిషేక కార్యక్రమం మరియు లోక కళ్యాణం కొరకు శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం, మహామంగళ హారతి తీర్థప్రసాద వినియోగం మరియు మధ్యాహ్నం అన్న సంతర్పణ ఏర్పాటు చేశారని యావన్మంది భక్తదులు ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొని శ్రీవారి కృప పొందాలని అర్చకులు, ఆలయ కమిటి తెలిపింది.



## నేడు క్యాన్సర్ ఉచితస్క్రీనింగ్ పరీక్షలు

### సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** స్థానిక ఏపీ మోడల్ స్కూల్ లో నేటి (ఆదివారం) ఉదయం 9 గంటలకు ఇండో అమెరికన్ బసవతారకం స్మారక క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఉచిత శిబిరం ఏర్పాటు చేసే మోడల్ స్కూల్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసాల తో కూడుకున్న క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా చేయిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారు ఉదయం 9గంటలకు శిబిరానికి చేరుకుని, అక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్లలో పేర్లు నమోదు చేసుకోవాలని, అనంతరం వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, డి హీరేహాళ్ మండల కన్వీనర్ గొడిశలపల్లి హనుమంత్ రెడ్డి, పూజారి శివ, కిష్ట తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిటిసి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే

### మానవత్వం చాటుకున్న శాసనసభ్యులు అమిలినేని



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుందుర్పి జడ్పిటిసి, వైసిపి నేత బోయ రాధాస్వామి కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ప్రమాదం జరిగిన రోజు ఫోన్ ద్వారా పరామర్శించి, అనంతరం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. రాజకీయ పార్టీలు పేరుతో ఒకరిని ఒకరు విమర్శించుకుంటున్న ఈ కంప్యూటర్ కాలంలో ప్రజా ప్రతినిధి అంటే తన నియోజకవర్గంలో కుల, మత రాజకీయాలకు సంబంధం లేకుండా ఆప్యాయంగా పలకరించి, ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేందర్ బాబు తిరుపట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## వీర జవాన్ మురళి నాయక్‌కు నివాళులర్పించేందుకు తరలిన ప్రజలు

▸▸ మొదటి పేజీ తరువాయి



వ్యాప్తంగా ఉన్న టిడిపి శ్రేణులు, ప్రజలు తరలి వెళ్లారు. వాహనాలకు జాతీయ జెండాలు కట్టుకొని భారత్ మాతాకు జై... మురళి నాయక్ అమర్ హై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. ఓవైపు వర్షం పడుతున్న లెక్కచేయకుండా నినాదాలు చేస్తూ వాహనాలు ర్యాలీగా బయలుదేరి వెళ్లాయి. వీర జవాన్ పార్థివ దేహాన్ని కడసారి చూసి నివాళులర్పించాలన్న ఉద్దేశంతో పెద్ద ఎత్తున నియోజకవర్గ ప్రజలు తరలి వెళ్లడం జరిగింది. దేశ ప్రజల కోసం తన తన ప్రాణంలో పణంగా పెట్టి శత్రువు మూకలను ఎదిరించి పోరాడాడని కొనియాడారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# చెన్నకేశవా.. గోవిందా.. గోవిందా

▸▸ మొదటి పేజీ తరువాయి





అనంతరం వేలాదిమంది భక్తులు రథోత్సవం వద్ద పూజలు నిర్వహించి ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం 4 గంటలకు బ్రహ్మరథోత్సవాన్ని లాగడానికి మొదలు పెట్టగానే ఆ ప్రాంతమంతా గోవింద నామ స్మరణాలతో మారం రోగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో వారిని అదుపు చేయడానికి పోలీసులు ఇబ్బంది పడ్డారు. ఈ బ్రహ్మోత్సవాల్ని తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలివచ్చారు. ఈ రథోత్సవంలో అన్నమయ్య సేవ మండల అధ్యక్షుడు పోరాల్ల పుల్లయ్య శిష్య బృందం, కళాకారులు సింగనిమేళం, పంచమా వాయిద్యం, బృందనాట్యంతో భక్తులను తన్మయత్వం చేశారు.

### రథోత్సవంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్, చిలక మధు

చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన రథోత్సవంలో మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతంకాటిమయ్య పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు రథం వద్దకు చేరుకుని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం యుద్ధంలో సైనికులకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని నిర్ణయించారు. యుద్ధంలో భారత్కు ఘనవిజయం ప్రసాదించాలని చెన్నకేశవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు పరిశే సుధాకర్, చేనేత ప్రముఖులు టిడిపి నాయకులు సంధ్యా రాఘవ, ఫణి కుమార్, చింతలపల్లి మహేష్ చౌదరి, నాగూర్ హుస్సేన్, భీమినేని ప్రసాద్ నాయుడు, పురుషోత్తం గౌడ్, అంబటి సనత్, జింకల రాజన్న, పూజ మొబైల్ సాయి, అడ్ర మహేష్, బొట్టు కృష్ణ, కొత్తపేట ఆది, 40 వ వార్డ్ ఇంచార్జ్ అశోక్, రాళ్లపల్లి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే స్వామి వారి మూలమూర్తికి సుప్రభాత సేవ, మహాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశిష్ట అర్చనలు, విశేష పూజలు జరిపారు. అనంతరం బ్రహ్మాది దేవతలను పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ధ్వజారోహణ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. తదుపరి సతీ సమేత శ్రీవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదనంతరం స్వామివారికి ప్రాకారోత్సవం నిర్వహించి ఉత్సవమూర్తులను ఆలయ మంటపం లో భక్తుల దర్శనార్థం కొలువు దీర్చారు. స్వామి



ప్రాకారోత్సవం ఉభయ దాతలుగా పెద్ద ముష్టూర్ గ్రామానికి చెందిన పెద్ద ఓబన్న, చిన్న ఓబన్న, గుంద్రాయప్ప, వన్నూరప్ప, జయమ్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# సుడిబండి ఉత్సవాల్లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి





**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని గుత్తి అనంతపురం కాసేపల్లి గ్రామాల మధ్య జరుగుతున్న బండి సుల తిరణాల ఉత్సవం శనివారం వైభవంగా జరిగింది తిరుణాల ఉత్సవానికి తాడపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి హాజరై ఏడుకొండల ఎడ్లతో లాగించి సుడిబండి రతాన్ని టెంకాయ కొట్టి ప్రారంభించారు ఆలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు రతాన్ని లాగించిన అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వెళ్లారు పన్నారపు బండ్లు ఇతర వాహనాలతో వచ్చి భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి సుంకులమ్మ ముత్యాలయ్య స్వాముల మొక్కులు చెల్లించారు తిరుణాల ఉత్సవాన్ని తిలకించడానికి మండలంలో ప్రజలే కాకుండా గుత్తి పామిడి గుంతకల్ ఇతర మం దలాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తిరుణాల ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవనంచినీయ సంఘటనలు జరగకుండా ఉండేలా సిఐ రామసు బ్బయ్య ఎస్సై ఆంజనేయులు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

### శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి

# జయంతి వేడుకలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :**

కనేకల్ మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే పంచామృత అభిషేకములు, పుష్పాభిషేకం మంగళహారతి, ప్రత్యేక పూజలు



నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ అర్చకులు రాజ గురు రాజ తెలిపారు.

## కట్టకిందపల్లి గ్రామంలో అలరించిన సత్యహరిశ్చంద్ర నాటకం ప్రదర్శన



పామిడి. మేజర్ న్యూస్: ఒకప్పుడు వినోదానికి పెట్టింది పేరుగా ఉన్న పౌరాణిక నాటకాలు చిత్ర పరిశ్రమ రాకతో క్రమేపీ ప్రాభవం తగ్గుతూ వచ్చాయి. నేటి తరం యువతకు పౌరాణిక నాటకాలు అంటే పుస్తకాలలో మాత్రమే చదువుకునే పరిస్థితి. దీంతో పౌరాణిక కళాకారులు కూడా పూర్తిగా తగ్గిపోయారు. పౌరాణిక నాటక ప్రదర్శనకు పెట్టింది పేరు. నాటి తరం కళాకారులతో పాటు నేటి తరంలో కూడా కొద్దిమంది అప్పుడప్పుడూ పౌరాణిక కళా ప్ర దర్శనలు ఇస్తూ ప్రజలను రంజింప చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి కట్ట కింద పల్లి గ్రామంలో రంగస్థల కళాకారుల ఆధ్వర్యంలో సత్యహరిశ్చంద్ర పూర్తి నాటకం ప్రదర్శన జరిగింది. పౌరాణిక నాటకాల ప్రదర్శన తెల్లవారే వరకు జరిగినా అభిమానులు కదలకుండా ఉండడం విశేషం. దీనిని బట్టి పామిడి మండలంలో లో పౌరాణిక నాటకాల పట్ల అభిమానుల ఆదరణ కొనసాగుతూనే ఉందనటానికి నిదర్శనంగా నిలిచింది. అదే సమయంలో పౌరాణిక నాటకాల ప్రదర్శన పుణ్యాన బాగుపడింది. రంగస్థల కళాకారుడు ఎం దేవరాజు. నారాయణరెడ్డి. పుంజా కృష్ణారావు. మస్తాన్. వన్నూరప్ప. అనిత కుమారి. పెనుగొండ నాగమణి. పాల్గొన్నారు

## అమ్మతనం కన్నా కమ్మనైనది సృష్టిలో లేదు

### – సిడిపిఓ రాధిక



కదిరి టౌన్, మేజర్ న్యూస్: అమ్మతనం కన్నా కమ్మనైనది సృష్టిలోనే లేదని అమ్మను అందరూ దైవంగా ఆరాధించి పూజించాలని కదిరి ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక తెలిపారు. మదర్స్ డే ను పురస్కరించుకుని శనివారం పట్టణం లోని బాబా కాలనీ ప్రైమరీ స్కూల్ నందు తల్లి నీకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సిడిపిఓ రాధిక తో పాటు సూపర్వైజర్ మమత హాజరయ్యారు. టిడిపి ఓ మాట్లాడుతూ ప్రతి బిడ్డ తొలి పలికే అమ్మ పదం అని, అమ్మ లేకుంటే ఈ సృష్టి లేదని, ప్రేమ మూర్తి లాంటి అమ్మ రుణాన్ని ఎన్నటికీ తీర్చుకో లేమన్నారు. జీవితంలో తల్లిని అందరూ ఎల్లప్పుడూ గౌరవించాలని, వారి అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు. అనంతరం ఇరువురు తల్లులకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అంజలి, ఆదెమ్మ, భాగ్యమ్మ, తల్లులు పాల్గొన్నారు.

## కాగడాల ర్యాలీ



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ బస్టాండ్ సర్కిల్లో శనివారం రాత్రి పాకిస్తాన్ తో యుద్ధంలో పోరాడి అమరుడైన మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కాగడాల ర్యాలీ మౌనం ప్రదర్శన, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వీర జవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పురవీధుల లో భారత వీర జవాన్ మురళి నాయక్ అమర్ హై.. పాకిస్తాన్ డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, బోర్డర్ జవాన్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, కోట్ల మంజురెడ్డి, గుంద్ర శివారెడ్డి,కే. భయ్యా రెడ్డి, పొరకల ప్రకాష్, ఎం శంకర, చంద్ర, పొరకల అభి, రామయ్య, నరసింహులు, జనసేన మహేష్, ఆంజనేయులు, టోపీ సాబ్, అమర్నాథ్, ఏపీ కేశవరెడ్డి, డీలర్ నరసింహులు, పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళి

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో కదిరి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త బి ఎస్ మక్బూల్ ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం మురళి నాయక్ ప్రాణాలర్పించిన గర్వించదగ్గ విషయం అన్నారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు అబ్దుల్ కలాం, ముస్తఫా, ప్రకాష్ హరినాథ్ రెడ్డి, వాల్మీకి సుధాకర్, సూర్యనారాయణ, డీలర్ నరసింహులు రవికుమార్, భయ్యా రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా భారీ ర్యాలీ

### – జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళులు.. – ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర మేజర్ న్యూస్: ఉగ్రవాదాన్ని అణచివేసే దిశగా భారత ప్రభుత్వం, సైన్యం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ కు భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో స్వాగతిస్తూ, భారత త్రివిధ దళాలకు మద్దతుగా మడకశిర పట్టణంలో పాక్ ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలతో భారీర్యాలీని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడి ఉద్యోగస్తులు ప్రజలు పెద్ద ఎత్తున నిర్వహించారు. తొలుతగ్గా స్థానిక పట్టణంలో ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా ఉద్యోగస్తులతో కలసివారు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ సైనికులతో వీరోచితంగా పోరాడి, వీర మరణం చెందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తాండ గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ ఎం. మురళి నాయక్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తార్ సాబ్, జిల్లా ఎస్సీ సెల్ మంజునాథ్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,



మద్దన కుంటప్ప, బిజెపి నాయకులు పురుషోత్తం, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్, శ్రీనివాస్, నాగేంద్ర, విక్రం, దాసప్ప ,బలరాం, శ్రీనివాసులు, వెంకట లక్ష్మమ్మ, సుధాకర్ నాయక్, హనుమంతు, మేఘన రమేష్, సీనప్ప, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, కార్యదర్శులు రంగే గౌడ్,తెలుగు యువత తిమ్మరాజు, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి మీడియా కోఆర్డినేటర్ రవి , రమేష్ ,బాబు, మంజు, రవి,జనసేన బిజెపి టిడిపి నాయకులు, అంగన్వాడి ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఉచిత మెగా వైద్య శిబిరం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో– అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారిచే క్యాన్సర్ నిర్ధారణ ఇతర ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించడం జరిగింది. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఉచిత మెగా వైద్య శిబిరం... భారీగా పాల్గొని క్యాన్సర్ స్క్రీనింగ్ ఇతర ఆరోగ్య సమస్యలకు సంబంధించి టెస్టులు, చెకప్స్ చేయించుకున్న పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే క్యాన్సర్ ప్రాణాంతకం కాదని జిల్లా ఎస్పీ వెల్లడించారు. క్యాన్సర్ రాకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై అవగాహన చాలా ముఖ్యం... అనుమానం వస్తే డాక్టర్లను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. అనంతరం... బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ కేన్సర్, లంగ్ కేన్సర్ లపై అవగాహన చేశారు. వయస్సు వల్ల జన్యుపరంగా లేదా అలవాట్ల వల్ల వచ్చే క్యాన్సర్లు రాకుండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు... వస్తే త్వరగా డిటెక్ట్ చేయడానికి సంబంధిత డాక్టర్లను సంప్రదించి టెస్టులు చేయించుకోవడం తదనుగుణంగా చికిత్స తీసుకోవాలని ఎస్పీ సూచనలు చేశారు. కాన్ఫరెన్స్ హాలులో పురుషులు, మహిళలకు వేర్వేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఫిజీషియన్, గైనకాలజీ, ఆంకాలజీ, తదితర విభాగాలకు సంబంధించి నిపుణులైన బసవతారకం ఇండో– అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డాక్టర్లచే హెల్త్ చెకప్ లు అనంతరం... బసవ తారకం హాస్పిటల్ కు సంబంధించిన ప్రత్యే బస్సులోనే అత్యాధునిక పరికరాల ద్వారా ఆయా విభాగాల్లో



నిపుణులైన డాక్టర్లు, టెక్నీషియన్లచే క్లినికల్ ఎగ్జామినేషన్ నిర్వహించారు. ఈకార్యక్రమం లో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, జిల్లా మాజీ గ్రంథాలయ ఛేర్మన్ నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు గౌస్ మహమ్మద్దీన్, హైదరాబాద్ బసవతారకం ఇండో– అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ గైనకాలజిస్ట్ శ్రవణకుమారి, హెచ్ఓడీ క్యాన్సర్ ప్రివెన్షన్ కృష్ణప్రసాద్, పిజీషియన్ రవిశంకర్ ప్రసాద్, రేడియాలజిస్ట్ శరత్ కుమార్, డిఎంఎస్ సులోచనారాణి, ఆర్టి రిజిష్టర్ అమూల్య , ఆర్టి డిఎన్బి సాయి మనోజ్, జిల్లా పోలీస్ వైద్యులు వెంకటేష్ ప్రసాద్, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, సి.ఐ లు ధరణికిశోర్, క్రాంతికుమార్, కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్ యాదవ్, శాంతిలాల్, హరినాథ్, వలీబాషా, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, బాబు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమీటీ సభ్యులు త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, సరోజ, నాగరాజు పోలీసులు వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శ ఆర్డిఓ ఆఫీస్ ఎదురుగా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సత్యసాయి జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులు అధ్యక్షతన ఈ నిరసన ప్రదర్శ నకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ గత ప్రభుత్వ విధానంలోనే కొనసాగుతున్నది దీనికి నిరసనగా ఈరోజు కలెక్టరేటెడ్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. తొమ్మిది రకాల పాఠశాల విధానాన్ని ఏపీటీఎఫ్ వ్యతిరేకిస్తుంది ప్రతి గ్రామీణ ప్రాంతాల్లోనూ ఒకటి నుంచి ఐదు తరగతిలో కొనసాగించాలి. ప్రధాన కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ 117 జీవో రద్దు చేస్తామని చెప్పి ఇంత వరకు రద్దు చేయకుండా రకరకాల సమీక్షలు చేస్తూరాష్ట్ర విద్యాశాఖ అధికారులు విద్యాశాఖతో ఆడుకుంటున్నారని. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రతి గ్రామీణ ప్రాంతంలోనూ పాఠశాల మూడు కిలోమీటర్లదూరంలో హై స్కూలుకొనసాగించాలి. గౌరవాధ్యక్షుడు పివి మాధవ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రంలో తెలుగు మాధ్యం లేకపోవడం చాలా దురదృష్టకరం కావున తెలుగు మాధ్యమని కొనసాగించాలని తెలియజేయడం జరిగింది రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల మాట్లాడుతూ ఇంతవరకు పి ఆర్ సి కమిటీ నియమించలేదు వెంటనే ప్రభుత్వం పిఆర్సి కమిటీని నియమించాలని, పెండింగ్ డి ఏ ల ను ప్రకటించాలని సబ్ కమిటీ నెంబర్లు నారాయణ. నాగరాజు సుధాకర్ రెడ్డి. రఫీ .మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయి శివ. వెంకట్ నాయుడు, కిలారీ హరి ప్రసాద్ . వెంకటరమణ నాయక్. ఈశ్వరప్ప. సేవినాయక్, నాగేంద్ర . కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఇసుక మేటలు పడి వ్యక్తి మృతి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దిగువ పల్లి గ్రామానికి చెందిన జెరిపిటి లక్ష్మీనారాయణ (60) శనివారం గ్రామం సమీపంలోని వంకలో ఎద్దుల బండి ద్వారా ఇసుక కోసం వెళ్లాడు. ఇసుక తవ్వుతుండగా ఒక్కసారిగా పెద్ద ఇసుక మేటలు పడడంతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. మృతుడు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్, రాష్ట్ర కార్యదర్శి అంజనప్ప స్వయాన సోదరుడు, మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



# కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చేయూత

**-చెక్కుల పంపిణీలో ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం శ్రీరామ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన 8మందికి లక్షా 93వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన ఆరోగ్య శ్రీ బిల్లులను కూడా చంద్రబాబు నాయకత్వంలోనే ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఇటు ఆరోగ్య శ్రీ వర్తించక ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్లు చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో మంచి మనసుతో స్పందిస్తున్నారని శ్రీరామ్ అన్నారు. పార్టీల కతీతంగా సాయం అందిస్తున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, సంధా రాఘవ, కొత్తపేట ఆది, పట్టణాధ్యక్షు లు పరిసే సుధాకర్, బొట్టు కిష్టా, జింకల రాజన్న, పూజమొబైల్ సాయి, వీరన్న, లింగమైయ్య, చిగిచేర్ల రాఘవరెడ్డి, తదితరులు పేర్కొన్నారు.

# ఈతకు వెళ్లి బాలుడు మృతి



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా కల్లూరుమండలం పోతరాయి గ్రామానికి చెందిన సంజీవనాయుడు, శారదాదంపతుల కుమారుడు నందీశ్వర నాయుడు (9) స్విమ్మింగ్ పూల్ ఈతకు వెళ్లిన సంఘటన శనివారం జరిగింది. టూటౌన్ పోలీసులు, బంధువులు తెలిపారు. వివరాలమేరకు...కల్లూరు మండలం పాతరాయి గ్రామానికి చెందిన సంజీవనాయడు కుమారుడు నందీశ్వరనాయుడు ధర్మవరంపట్టణంలోని గీతానగర్‌లో ఉన్న చిన్నాన్న క్రిష్ణ ఇంటికి తేరుకు వచ్చాడు. ఈ పట్టణంలోని జీవానంద స్కూల్ సమీపంలో రెండు స్విమ్మింగ్ పూల్ ఉన్నాయి. చిన్నాన్న వెంట ఈతకు వెళ్లాడు. అయితే అక్కడ చిన్న స్విమ్మింగ్ పూల్ ఈత కొడుతున్నాడు. ఆ తరువాత చిన్నానకు తెలియకుండా పెద్ద స్విమ్మింగ్ ఫుల్ లోకి దూకడంతో అందులో మునిగిపోయాడు. ఆ తరువాత గమనించిన బాలుడి చిన్నాన్న నందీశ్వర్ నాయుడు ఎక్కడికి వెళ్లాడు అంటూ వెతికిన తర్వాత పెద్ద స్విమ్మింగ్ పూల్ లో చూశాడు అందులో ఆ బాలుడు ఉన్నట్లు గమనించి బయటకు తీసి బాలుని ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు వైద్యులు తెలిపారు. బాలుడు ప్రభుత్వ పాఠశాలలో 2 వ తరగతి చదువుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటంకు నివాళులర్పించిన శంకర్ నారాయణ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో అమరుడు అయినా వీర జవాన్ మురళి నాయక్ చిత్ర పటానికి మాజీ మంత్రి శంకర్ నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ నివాళు లర్పించారు. వారి నివాసానికి వెళ్లి తల్లీ తండ్రులను పరామర్శించారు. అనంతరం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు పహల్వాన్ దాడి తర్వాత మన శత్రుదేశం పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధం లో ఐదు మంది పాకిస్తాన్ జవాన్లను మట్టుపెట్టి వీర మరణం పొందిన దేశ చరిత్ర చిరస్థాయిగా వీర జవాన్ మురళి నాయక్ నిలిచారన్నారు. స్థానిక సర్పంచ్ నర్సిరెడ్డితో పాటు గోరంట్ల, సోమందేపల్లి, పెనుకొండ మండలానికి చెందిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీరజవాన్‌కు ఘన నివాళులు




**ధర్మవరం మేజర్ న్యూస్:** పాకిస్థాన్ తో జరిగిన యుద్ధంలో వీర మరణం పొంచి ఉంది జవాన్ మురళీనాయక్ దేశం కోసం చేసిన సేవలు వెలకట్టలేనివని ఆలిండియా రైతుసంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సీపీఎం పట్టణ కార్యదర్శి మారుతీలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరజవాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశసరిహద్దుల్లో సైనికుల పోరాటాలు, ప్రాణత్యాగాలకు ఎవరు వెలకట్టలేరన్నారు. మురళీనాయక్ మరణం వృథా కాద న్నారు. మురళీనాయక్ కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఇటువంటి వీర జవాన్లకు అన్ని రకాలుగా ప్రభు త్వాలు ఆదుకునే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్ హెచ్‌బాషా, జేవీరమణ, అయూబ్ ఖాన్, వెంకటస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శినాగార్జున పాల్గొన్నారు.

# తెలుగు బిడ్డకు అశ్రునివాళి

**-బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఇండియా–పాకిస్తాన్ యుద్ధంలో శత్రుమూకల దాడిలో వీరమరణం పొందిన వీరజవాన్ మురళి నాయక్ కు రాయదుర్గం బంజారా ఉద్యోగుల సేవా సంఘం సభ్యులు శనివారం సాయంత్రం ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని వినాయక సర్కిల్ లో దేశభక్తి తో అశృనివాళి ఘటించారు. సందర్భంగా టీచర్ రవి కుమార్ నాయక్ , శివశంకర్ నాయక్ మాట్లాడుతూ దేశంలోని ప్రజలంతా శాంతియుతంగా, సురక్షితంగా జీవించగలుగుతున్నారు అంటే అది ప్రాణాలకు తెగించి , శత్రు దేశం నుండి నిరంతరం మనల్ని రక్షిస్తున్న భారత సైనికుల చలవే అన్నారు. సైనికులు తమ కుటుంబాలను వదిలి దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించడం ఓ గొప్ప త్యాగం అన్నారు. అలాంటి త్యాగధనుడు , దేశం కోసం యుద్ధం లో అశువులు బాసిన మురళి నాయక్ వీరమరణం వృథా కాదన్నారు. దేశ రక్షణ కోసం అవసరమైతే ప్రాణాలైనా అర్పించడానికి మేము సైతం సిద్ధంగా ఉన్నామని అన్నారు. వీరమరణం పొందిన మురళి నాయక్ యావత్ భారత జాతి గుండెల్లో అమరహే! అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బంజారా సంఘ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, యువత పాల్గొన్నారు.

# స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్ష

**-రథోత్సవంలో చెన్నకేశవ స్వామికి పరిటాల శ్రీరామ్ ప్రత్యేక పూజలు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో శనివారం జరిగిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మరథోత్సవంలో తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం పరిటాల శ్రీరామ్ స్థానిక టీడీపీ నాయకులతో కలసి స్వామి వారిని దర్శించుకున్నారు. రథోత్సవం నిర్వాహకులు శ్రీరామ్ కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీరామ్ స్వామివారికి వస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించారు. రథంలో కొలువు దీరిన స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం ప్రజలపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. యుద్ధంలో భారత్ కు విజయాన్ని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. రథోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చిన నేపథ్యంలో సంయమనంతో ఉండాలని.. నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ దండం కాటమయ్య టిడిపి నాయకులు చందా రాఘవ సుధాకర్, గొర్తి మహేష్ చౌదరి , రాళ్లపల్లి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# వాల్మీకి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తాం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పదవ తరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనబరచిన వాల్మీకుల విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్టు వాల్మీకి ఉద్యోగసంఘం నియోజకవర్గ అధ్యక్ష ప్రదానకార్యదర్శులు నరసింహులు, వాల్మీకి రాంప్రసాద్‌లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రతిబా పురష్కారాలు పెనుకొండలోని మిట్ట ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 25న అందజేయడం జరుగుతాయి. 10వతరగతిలో ప్రభుత్వ పాఠశాలలో 450 మార్కులు, ప్రైవేటు పాఠశాలలో 500 మార్కులువచ్చిన విద్యార్థులు, అలాగే ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలల్లో 750 మార్కులు, ప్రైవేటు కళాశాలలో 850 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థి ని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9177620400, 9394798674, 99666926161 నెంబర్లను సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

# హెచ్..ఐ.వి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సరోజమ్మ కళా బృందం తో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా పట్టణంలోని ప్రధాన మార్కెట్ సర్కిల్ నందు వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలలో సరోజమ్మ కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ధర్మవరం వైద్యాధికారి డా నజీర్, ఐసిటిసి కౌన్సెలర్ వనమాల ల్యాబ్ టెక్నీషియన్ భార్గవి, శక్తి మైత్రి మహిళా సంఘం పియూ ధర్మవరం ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్, ఓ.ఆర్.డబ్ల్యూ త్రివేణి, లక్ష్మీ, కవిత, సరస్వతి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మవరం కవి నక్కల వెంకటేశ్‌కు ఘన సన్మానం




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణానికి చెందిన కవి నక్కల వెంకటేష్ కు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి డైరెక్టర్ ఆఫ్ ఆర్ట్ స్టూడెంట్స్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మన పల్లె జానపద జాతర అనే కార్యక్రమంలో కవి నక్కల వెంకటేష్ కు తన జానపద గేయాలను ఆలపించిన పిదప జానపద కళా వేదిక అధ్యక్షులు తిరుపతి అరవ జయపాల్ చేతులమీదుగా జ్ఞాపిక తో పాటు దృశ్యాలువాతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నక్కల వెంకటేష్ మాట్లాడుతూ తన చిన్నతనం నుంచే జానపద గేయాలను ఆలపించేవాడని, నేడు మరుగున పడిపోతున్న పల్లె జానపద గీతాలను ప్రజల్లోకి తేవడానికి నేటి సమాజంలో ఇలాంటి కవుల ప్రశంసలు అందుకోవడం నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతిలో ఇటువంటి అవకాశం నాకు ఇవ్వడం ఎంతో సంతృప్తికరంగా, ఆనందదాయకంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులు నక్కల వెంకటేశును అభినందించారు.

## వృద్ధులకు దుస్తుల పంపిణీ



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ సాయి సేవా ట్రస్ట్ ద్వారా వృద్ధ అనాధాశ్రమం లో కదిరికి చెందిన కొత్తపల్లి ముత్యం రెడ్డి, లలితమ్మల మనవరాలు ఆరాధ్య పుట్టిన రోజు సందర్భంగా శనివారం వస్త్రాలతో పాటు రెండు రోజులకు సరిపడా భోజనం ఏర్పాటు చేశారు. వృద్ధులకు ముత్యం రెడ్డి చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ మా మనవరాలు పుట్టినరోజు సంద ర్భంగా ఇలాంటి కార్యక్రమం చేయడం చాలా సంతోషించదగ్గ విషయమని, ప్రతి ఒక్కరూ పేదలకు వృద్ధులకు తమ వంతు సహాయం అందించాలన్నారు. ఈ వృద్ధ అనాథ ఆశ్రమం ప్రశాంత వాతావరణంలో చాలా బాగుంది. ఏ అండ లేనివారికి మండలంలో ఇలాంటి వృద్ధాశ్రమం ఉండటం శుభ పరిణామం అన్నారు. వృద్ధ అనాధాశ్రమం ఏర్పాటు చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు తులసమ్మ ,శివరామిరెడ్డి, నరేందర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, శారదమ్మ అనసూయమ్మ, పర్వీన్ ు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ పరీక్షలకు ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ

హిందూపురం మేజర్ న్యూస్ :- డీఎస్సీ పరీక్షల కోసం టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్)పరీక్షలు అర్హత సాధించిన జిల్లా వాసులకు ఆన్లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. బిసి, ఈబిసి కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి, మెగా డి.యస్.సి. ఆన్లైన్ ఉచిత శిక్షణ కొరకు టెట్ పరీక్షలో అర్హత సాధించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జత పరచి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారిత అధికారి వారి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని, ఇందుకు మే15 వ తేదీ ఆఖరి రోజుని అధికారిని ఎస్. నిర్మలా జ్యోతి ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. దరఖాస్తు పత్రాలను ఈ కార్యాలయము నుండి పొందవచ్చునని, మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## మాతృమూర్తి రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిది

### - ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక



కదిరి, మేజర్ న్యూస్ : జన్మనిచ్చిన తల్లి రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది, తల్లికి సేవ చేయడం దేవుడు కల్పించిన మహా భాగ్యమని కదిరి ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక తెలిపారు. శనివారం కదిరి పట్టణంలోని గొల్లదానిమండపం సెక్టార్ నందు తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. సిడిపిఓ మాట్లాడుతూ తల్లి తన బిడ్డల కోసం ఎంతో త్యాగం చేస్తుందని వివరించారు. మనకు జీవితాన్ని ప్రసాదించిన తల్లికి సేవ చేయడం గొప్ప వరంగా భావించాలని తెలియజేశారు. సందర్భంగా అని తల్లి గొప్పతనం తో పాటు తల్లి బిడ్డల అనుబంధం, పిల్లలచే తల్లికి పాదాభివందనం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు భాను ,మాధవి ,సాయి, లక్ష్మి,సమీనా, తల్లులు పాల్గొన్నారు.

## గౌడనహల్లి పంచాయతీలో నూతన కమిటీ సభ్యుల ఎన్నిక



మడకశిర, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుం డుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు శనివారం గౌడన హల్లి పంచాయతీ తెదేపా నూతన కమిటీ సభ్యుల ఎన్నికను అబ్జర్వర్లు కోట్ల రంగే గౌడ, శ్రీనివాస్, లోకేష్ సమక్షంలో పంచాయతీ పరిధిలో గల జమ్మానిపల్లి తురకవాండ్లపల్లి, గౌడనహల్లి గ్రామాలకు నూతన కమిటీల సభ్యులను స్థానిక నాయకులు ఎన్నుకున్నారు. గ్రామ పంచాయతీ యూనిట్ ఇంచార్జ్ గా నరసింహప్ప, కో ఇంచార్జ్ రామాంజినేయులు, గ్రామ కమిటీ అధ్యక్షులుగా తిమ్మప్ప ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, బూత్ 171 బూత్ కన్వీనర్ సోము శేఖర్, కో కన్వీనర్ గంగాధర్ (ఎన్టీఆర్), నంబర్ 172 బూత్ కన్వీనర్ హరీష్, కో కన్వీనర్ సత్యనారాయణ, 173 బూత్ కన్వీనర్ సన్న హనుమంతు, కో కన్వీనర్ దేవరాజు, ప్రధాన కార్యదర్శి అరటి కాయల రామచంద్ర, గ్రామ కార్యదర్శిలుగా బి చౌడప్ప, బి లక్ష్మీ నారాయణ, మారుతీ గ్రామ కార్య నిర్వాహక కార్యదర్శులుగా మహబూబ్ బాషా, మారుతీ, మద్దిలేటి, గ్రామ కోశాధికారి గా రమేష్ లను గ్రామ కమిటీ సభ్యులు గా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు యువకుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడనహల్లి పంచాయితీ తెదేపా నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాలపాటి దిన్నె ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం నుండి ఆలయ శుద్ధి ప్రత్యేక అలంకరణ, అర్చనలు , అభిషేకాలు, ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిం.చారు. దూప దీప నైవేద్యాలను సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించు కున్నారు. ఆలయ ఈవో ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# వీరుడా.. వందనాలు..

### - వీర జవాన్ మురళినాయక్ కు ఘన నివాళి



తనకల్లు, మేజర్ న్యూస్ : పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో అనేకమంది శత్రు మూకలను మట్టి కరిపించి చివరకు తన ప్రాణాలను కూడా దేశం కోసం అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కు మండ లంలోని కొక్కంటి క్రాస్, తనకల్లులో తెలుగుదేశం, జనసేన, బిజెపి ల నాయకులు, యువకులు కలిసి వీరుడా వందనం అంటూ అమర్ రహే మురళి నాయక్ అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదానికి ఊతమిస్తూ అనునిత్యం భారత్ పై ఉగ్రదాడులు జరపాలని ఆలోచనలతో ముందుకు వెళ్తున్న పాకిస్తాన్ కు అదృశ్యమయ్యే సమయం ఆసన్నమైందని లక్షలాది మంది సైనికులతో పాటు మా యువకులమంతా సైనికులుగా మారుతామని పాకిస్తాన్ కు హెచ్చరించారు. వీర సైనికులు దేశ సేవ కోసం తమ ప్రాణాలను త్యాగం చేస్తున్నారని, అలాంటి వీరులను మనం ఎవ్వరు కూడా మరవకుండా స్మరించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, సంకు వెంకటరమణ, జనసేన నాయకులు యుగంధర్ అమర కార్తికేయ, సంకు వెంకటరమణ సోంపాలెం నాగ భూషణం, బాగేపల్లి శ్రీనాథ్, అరటికాయలు రవి, ముస్తఫా, శంకర, రవికుమార్ చంద్రప్ప, వెంకటేష్, సురేష్, హరినాథ్ హర్ష వాల్మీకి సుధాకర్ కుమార్లతో పాటు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీర జవాన్‌కు నివాళులు

కదిరి టౌన్, మేజర్ న్యూస్:యుద్ధభూమిలో వీర మరణం పొందిన గోరంట్ల మండలం తల్లి తండాకు చెందిన మురళి నాయక్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కల్లి తండాకు చేరుకొని, వీరమరణం పొందిన ఇంటి వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాళ్ళు అర్పించినవారిలో కదిరి వైఎస్ఆర్సిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, నాయకులు ఉన్నారు.



## వీర జవాన్ మృతికి నివాళులు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :భారత్ - పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ మృతికి ఎస్ టి యు శ్రీ సత్యసాయి జిల్లా శాఖ పక్షాన సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ రెడ్డి , చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ లో భాగంగా దేశ రక్షణే ప్రథమ కర్తవ్యంగా భావించి ముష్కరులను మట్టు బెట్టు క్రమంలో వీరమరణం పొందిన వీర జవాన్ మురళీ నాయక్ త్యాగం మన దేశం ఎప్పటికీ మరువలేనిది, దేశ భద్రత కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టిన వీర జవాన్ మన మురళి నాయక్ అని కొనియాడారు. వారికి ఘన నివాళి అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని, ఆ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని తెలిపారు.

## జవాన్ మృతికి ఘన నివాళులు



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ప్రధాన కూడలి నందు శనివారం రాత్రి మండల ప్రజలు జమ్మూ కాశ్మీర్ పాకిస్తాన్ లో జరిపిన ఎదురు కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జవాన్ మురళి నాయక్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, కొవ్వొత్తుల ప్రదర్శన తో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష దైవమే అమ్మ

### ఐసిడియస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి



తనకల్లు, మేజర్ న్యూస్ : సృష్టిలో అమ్మను మించిన దైవముం డదని, అలాంటి ప్రత్యక్ష దైవమే అమ్మ అని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి పేర్కొన్నారు. మండలంలోని మల్లీ రెడ్డిపల్లి, చీకటిమానిపల్లె అంగన్వాడి కేంద్రాల్లో నల్లచెరువు ప్రాజెక్టు సిడిపిఓ జయంతి ఆదేశాల మేరకు మదర్స్ డే పురస్కరించుకుని శనివారం అమ్మకు వందనం కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలతో తల్లి యొక్క విశిష్ట తను తెలియజేస్తూ తల్లికి పాదాభివందనం చేయడం వల్ల అమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని వారికి తెలియజేయడం జరిగింది. తల్లి యొక్క విశిష్టత గురించి పిల్లలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రెడ్డమ్మ, పద్మావతి, పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లికి వందనం



మడకశిర మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర పట్టణ ఒకటవ అంగన్వాడి కేంద్రం అదేవిధంగా చీపులేటి రెండవ అంగన్వాడి సెంటర్ల వద్ద శనివారం తల్లికి వందనం కార్యక్రమం సందర్భంగా సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో తల్లులకు పిల్లలు పాదాభివందనం చేశారు. పిల్లలు భవిష్యత్తులో మంచి విద్య వేత్తలుగా ఎదిగి మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షిస్తూ పిల్లల తల్లులు పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శంకరమ్మ, ,కార్యకర్త బి, హారీఫా చీపులేటి అంగన్వాడి కార్యకర్త ఎన్,సవితమ్మ, పిల్లల తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధి నివారణపై అవగాహన



రోళ్ల మేజర్ న్యూస్: మండల పరిధిలోని జి జి హట్టి గ్రామంలో ఇటీవలే అతిసారా వ్యాధితో ఒక బాలిక మృతి తో పాటు 20 మందికి వాంతులు విరేచనాలతో ఆసుపత్రి పాలయ్యారు. జి జి హట్టి గ్రామంలో శనివారం డాక్టర్ మంజువాణి ఆధ్వర్యంలో వైద్యాధికారులు గ్రామంలో పర్యటించి అతిసార వ్యాధి నివారణకై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాధి రాకుండా గ్రామస్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని డాక్టర్లు సూచించారు.. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసులు, డిస్టిక్ ఇమ్యూనికేషన్ అధికారిని డాక్టర్ సౌందర్య, సిడిపిఓ నాగమల్లేశ్వరి, తహసిల్దార్ షేక్షావలి, ఎంపీడీవో రామారావు, ఆర్ ఐ గిరియప్ప, సూపర్వైజర్ ఎం సన్నక్క, కే లీలావతి, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం ఆశ, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

**– సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



**మడకశిర మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని పేద ప్రజలు ఆర్థికంగా చతికిలబడి బయట అధిక వడ్డీలతో అప్పులు తెచ్చి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న పేద ప్రజలకు సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమం ఒక వరమని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవన వద్ద శనివారం లబ్ధిదారులకు వారు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 28 మంది లబ్ధిదారులకు 10 లక్షల 92 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వారికీ శనివారం అందజేశామన్నారు. గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి మడకశిర నియోజకవర్గానికి ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేయలేకపోగా కేవలం రాజకీయం కోసం మాత్రమే పనిచేశారన్నారు. గతంలో తెదేపా పాలనలో నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజలు ఆసుపత్రులలో చికిత్స చేయించుకొన్న బిల్లులను గత మాజీ ఎమ్మెల్యేకు ఇస్తే లబ్ధిదారులకు వచ్చిన చెక్కుల సైతం స్వాహా చేయడం జరిగిందన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే అవినీతిపై కొన్ని పత్రికలలో ప్రచురించడం జరిగిందన్నారు.వైసీపీ పాలనలో కేవలం దండుకోవడం దాచుకోవడం తప్ప ప్రజల పక్షాన నిలిచింది లేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అన్ని వస్తువుల రేట్లను పెంచిందన్నారు. కానీ ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ దిశగా పయనిస్తోందని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పనిచేస్తున్నరన్నారు. అనంతరం చెక్కులను అందజేసిన సీఎం చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, అదేవిధంగా గుండుమల తిప్పేస్వామికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు కౌన్సిలర్లు,క్లస్టర్ ఇన్చార్జులు, ప్రధాన కార్యదర్శులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నాయకులు, లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ముస్లింలకు పెద్దపీట వేస్తా..

**– మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన ముస్లిం నాయకులు జెబి ఉల్లా, వసీం బేగ్**



మడకశిర, మేజర్ న్యూస్ : తాడేపల్లి వైఎస్ఆర్సిపి క్యాంపు కార్యాలయంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో ముస్లిం ఐక్య వేదిక పట్టణ అధ్యక్షులు వసీం బేగ్, ముస్లిం నాయకులు జెబి ఉల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గ వైకాపా పెద్దలతో కలిసి కేంద్ర పార్టీ కార్యాలయం లోని ప్రజా ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ పార్టీ బలోపేతంపై మరియు పలు విషయాలను చర్చించినట్టు రాబోయే ఎన్నికల్లో తప్పకుండా వైకాపా జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేసినట్లు ఈరలక్కప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గానికి తప్పకుండా అభివృద్ధికి పాటు పడతానని యువకులకు నిరుద్యోగులకు గుర్తించి సముచిత స్థానం కల్పిస్తానని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముస్లిం నాయకులు జాబి ఉల్లా తో నియోజకవర్గము లో ఉన్నటువంటి ముస్లింలకు పెద్దపీటం వహిస్తానని జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు అదేవిధంగా కార్యకర్తలకు అండగా ఉంటానని మాట ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్పతోపాటు నరసేగౌడ్,. ముస్లిం నాయకులు వసీం బేగ్, జెబి ఉల్లా, గంగుల వాయి పాల్యం చాంద్ బాషా, సీనియర్ నాయకులు సైఫుల్లా తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తిరుపతినాయుడు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరానికి వచ్చే రోగులు తమ పాత హెల్త్ రికార్డులతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకొని హాజరవ్వాలని ఆయన తెలిపారు. సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలకు ఏర్పాట్లు సిద్ధం

**– జిల్లా ఎస్పీ వి.రత్న**



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: భారత దేశ సరిహద్దు లో పాక్ జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ అంత్యక్రియలకు రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ ,పవన్ కళ్యాణ్ ,హెూంమంత్రి వంగలపూడి అనిత హాజరుకానున్నారు.

శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని కల్లి తాండ స్వగ్రామానికి మురళి నాయక్ భౌతికకాయం శనివారానికి చేరుకోనుంది. గుమ్మయ్యగారిపల్లి నుంచి భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం ఆదివారం అంత్యక్రియలు జరగనున్నాయి. పాక్ జరిపిన కాల్పుల్లో మరణించిన నేపథ్యంలో అధికారిక, సైనిక లాంఛనాలతో జరిగే అంత్యక్రియలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐ.టీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో పాటు హెూంమంత్రి అనిత హాజరై మురళీ నాయక్ పార్థివదేహానికి నివాళి అర్పించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.రత్న ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఈ సందర్భంగా పటిష్ట మైన పోలీస్ భద్రత ఏర్పాట్లు సిద్ధం చేశారు.

## జేసీ నివాసంలో మంత్రి బీసీ భేటీ

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శనివారం పర్యటించారు. అనంతరం పట్టణంలోని జేసీ నివాసము నందు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ని, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న పలు అభివృద్ధి అంశాలపై మంత్రి తో జెసి చర్చించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వీర జవాన్ మురళి నాయక్ త్యాగం అందరికీ స్ఫూర్తి

**– ఎమ్మెల్యే కందికుంట**



కదిరి, మేజర్ న్యూస్ :పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధ భూమిలో భరతమాత ముద్దుబిడ్డ, వీర జవాన్ మురళి నాయక్ వీరమరణం చెందారని , కదిరి నియోజకవర్గ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్న ట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట మాట్లాడు తూ వీర జవాన్ మురళి నాయక్ త్యాగం మా అందరికీ స్ఫూర్తిగా తెలిపారు. జాతి మొత్తం వందేమాతరం నినాదంతో ముందుకు వెళ్లాల్సిన సమయ మన్నారు. జాతి కోసం దేశం కోసం సైనికులు యుద్ధభూమిలో పోరాడుతున్నారని తెలిపారు. కదిరి నుంచి కొడికొండ చెక్పోస్ట్ 100 వాహనాలలో వీర జవాన్ నివాళు లు అర్పించడానికి వెళ్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కుటుంబాన్ని విడిచి దేశ పౌరుడిగా దేశ భక్తిని చాటుకున్నారని తెలిపారు. అంతిమయాత్రలో ప్రజలందరూ పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సరిహద్దుల్లో పోరాడుతున్న సైన్యంకు అన్ని పార్టీలు ఒకే నినాదంతో ముందుకు సాగాల్సిన సమయం ఇదని తెలిపారు. యుద్ధభూమిలో పోరాటం చేస్తున్న సైనికులకు యావత్ భారతావని వారి వెంట ఉందని తెలియజేశారు. సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా సీ9 రెస్టారెంట్ ప్రారంభోత్సవం



నల్లచెరువు ,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాత స్టేషన్ సమీపంలో మదనపల్లి రోడ్డుకు గల ప్రదేశంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరికీ అందుబాటులో ఏర్పాటుచేసిన సి9 రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతుల మీ దుగా ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు చెవిటి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సరసమైన ధరలతో నాటుకోడి పులుసు, చిల్లి గారే, స్పెషల్ వంటకాలతో మరిన్ని అందుబాటులోకి తెస్తున్న తెలిపారు.



## నామకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల

గుడిబండ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నాచేపల్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు భూతే గౌడ కుమారుడు తన్విక్ చంద్ర నామకరణ వేడుకలను తమ నివాసం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. అనంతరం తమ ఆహ్వానం నుంచి కార్యక్రమానికి విచ్చేసిన గుండుమల తిప్పేస్వామి కి భూతే గౌడ్ శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఆయన బూతే గౌడ్ దంపతులకు నామకరణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, క్లస్టర్ ఇంచార్జ్ లక్ష్మీ నరసప్ప, నాయకులు పాల్గొన్నారు.

## మురళి నాయక్ వీరమరణాన్ని జాతి మరచిపోదు..

### వీర జవాన్ స్వగ్రామానికి వెళ్లి కన్నీటి నివాళి అర్పించిన జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మురళి నాయక్ వీర మరణాన్ని జాతి ఎన్నటికీ మరవదని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి అన్నారు. శనివారం వీర జవాన్ స్వగ్రామానికి వెళ్లి ఆయన కన్నీటి నివాళి అర్పించారు. మురళి నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయ్ రామ్ నాయక్ ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యుడు వెంకటేష్, గోరంట్ల మండల అధ్యక్షుడు సంతోష్, పెనుగొండ నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీనివాసులు, అనిల్ తిరుపాల్ నాగేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**– కార్మిక సంఘాల నేతల పిలుపు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: లేబర్ కోడ్స్ ను రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు ఈ 20 న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని శనివారం స్థానిక ఎన్జీవో హోమ్ లో కార్మిక సంఘాల సదస్సు ఏఐటియుసి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కృష్ణుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ముత్తూజా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి, ఓబులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి మే 20 న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె చేపట్టాయన్నారు. కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా హరించిందన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా అమలు జరగడం లేదన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు, కేంద్రంలో 8 వ రాష్ట్రంలో 12 వ వేతన సంఘం ఏర్పాటు చేయాలన్నారు. కార్మిక చట్టాలను కొనసాగించి లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. ప్రైవేటీకరణ విధానాలు నిలుపుదల చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు. సుప్రీం కోర్టు సూచన మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇతర డిమాండ్లపై జరుగు సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, వైఎస్ఆర్టియుసిజిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, ఏఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ఐ ఎన్ టి యు సజిల్లా కార్యదర్శి కంబన్న తదితరులు పాల్గొన్నారు.